ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 17.11.2025 సమయం:12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. బీహార్‌లో కొత్త ప్రభుత్వన్ని ఏర్పాటు చేయడానికి NDA భాగస్వామ్య పక్షాల మధ్య రాజకీయ కసరత్తు ముమ్మరం అయింది.
2. అమెరికా నుంచి ద్రవీకృత పెట్రోలియం గ్యాస్, వంటగ్యాస్ ను దిగుమతి చేసుకోవడానికి ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు ఒక సంవత్సరం ఒప్పందంపై సంతకం చేశాయి.
3. ఈ రోజు తెల్లవారుజామున మక్కాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అనేక మంది భారతీయ తీర్థయాత్రికులు మరణించినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంపై విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు.
4. బంగ్లాదేశ్ మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనా పై నేరారోపణ కేసులో అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ ఈరోజు తీర్పును ప్రకటించనుంది.

----------------------

**NDA**

బీహార్‌లో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి NDA భాగస్వామ్య పక్షాల మధ్య రాజకీయ కసరత్తు ముమ్మరం అయింది.. పాట్నా, న్యూఢిల్లీలలో NDA కూటమి సభ్యుల మధ్య చర్చలు జరుగుతున్నాయి. మంత్రివర్గ నిర్మాణం, మంత్రి మండలిలో వివిధ భాగస్వామ్య పార్టీలకు ప్రాతినిధ్యం వంటి వివిధ అంశాలపై చర్చ జరుగుతోంది. JDU శాసనసభా పార్టీ తన నాయకుడిని ఎన్నుకోవడానికి ఈరోజు పాట్నాలో సమావేశం కానుంది. JD(U)కి చెందిన కొత్తగా ఎన్నికైన 85 మంది ఎమ్మెల్యేలు నితీష్ కుమార్‌ను పార్టీ శాసనసభా పక్ష నాయకుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకునే అవకాశం ఉంది. ఈ సమావేశం తర్వాత BJP కూడా తన

శాసనసభా పక్ష నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉంది. NDA శాసనసభా పక్ష సమావేశం కూడా ఈరోజు జరిగే అవకాశం ఉంది.

**NSD**

------------------------

**BIHAR**

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన నేపథ్యంలో బీహార్ ప్రధాన ఎన్నికల అధికారి వినోద్ సింగ్ గుంజియల్ పాట్నాలోని రాజ్ భవన్‌లో 243 మంది కొత్త సభ్యుల జాబితాను గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్‌కు సమర్పించారు. ఈ జాబితాలో NDA నుండి 202 మంది సభ్యులు, మహాఘటబంధన్ నుండి 34 మంది, AIMIM, ఇండియన్ ఇన్‌క్లూజివ్ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ శాసనసభ్యుల పేర్లు ఉన్నాయి.

**NSD**

------------------------

**DAY SHAH - NORTHERN ZONAL COUNCIL**

హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఉత్తర జోనల్ కౌన్సిల్ (NZC) సమావేశం జరుగుతోంది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తున్నారు. ఉత్తర జోనల్ కౌన్సిల్‌లో హర్యానా, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, ఢిల్లీ, జమ్మూ కాశ్మీర్, లద్దాక్, చండీగఢ్ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల సీనియర్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం, నీటి పంపిణీ సమస్యలు, అభివృద్ధి పనులు ఈ సమావేశంలో చర్చిస్తారని భావిస్తున్నారు.

**NSD**

------------------------

**SHAH- LAJPAT RAI**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు స్వాతంత్ర్య సమర యోధుడు లాలా లజపతి రాయ్ అమరత్వ దినం సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో లజపతి రాయ్ చూపి విప్లవాత్మక ఆలోచనలతో, పేదలు, రైతులు యువతను సంఘటిత పరిచి, సాయుధ విప్లవాన్ని చేపట్టడానికి ప్రేరేపించారని, సోషల్ మీడియా పోస్ట్‌లో అమిత్ షా స్మరించుకున్నారు. ఆయన దేశం కోసం చేసిన త్యాగం, స్వాతంత్ర్య పోరాటంలో చెల్లాచెదురుగా ఉన్న పోరాట యోధులను ఏకం చేయడంలో చేసిన కృషి, స్వాతంత్ర్యోద్యమాన్ని గొప్ప జ్వాలగా మార్చిందని మంత్రి అన్నారు. బ్రిటిష్ వారి దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడడంలో లజపతి రాయ్ పోషించిన పాత్రను అమిత్ షా శ్లాగించారు.

**NSD**

------------------------

**INDIA - US –LPG**

అమెరికా నుంచి ద్రవీకృత పెట్రోలియం గ్యాస్, వంటగ్యాస్ ను దిగుమతి చేసుకోవడానికి ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు ఒక సంవత్సరం ఒప్పందంపై సంతకం చేశాయి. కంపెనీలు సంవత్సరానికి 2.2 మిలియన్ టన్నుల ఎల్‌పిజిని దిగుమతి చేసుకుంటాయని, వీటిని యుఎస్ గల్ఫ్ కోస్ట్ నుండి సేకరిస్తాయని పెట్రోలియం, సహజ వాయువు మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నారు.

**NSD**

------------------------

**Bhupender Yadav**

కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ ఈ ఉదయం బ్రెజిల్‌లోని బెలెమ్‌కు చేరుకున్నారు. రాబోయే కొద్ది రోజుల్లో వాతావరణ మార్పుల పై చర్చలలో తాను పాల్గొంటానని, అనుసరణ, వాతావరణ, ఆర్థికం తదితర కీలక అంశాలపై జరిగే చర్చల్లో భారత్ అభిప్రాయాన్ని వినిపిస్తామని భూపేంద్ర యాదవ్ సామాజిక మాధ్యమ పోస్ట్ లో తెలిపారు.

**NSD**

------------------------

**FUR. REV. MADINA-ACCIDENT**

ఈ రోజు తెల్లవారుజామున మక్కా నుండి మదీనాకు వెళ్తున్న బస్సు డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో అనేక మంది భారతీయ తీర్థయాత్రికులు మరణించినట్లు తెలుస్తోంది. ఈ సంఘటన తెల్లవారుజామున 1.30 గంటలకు ముఫ్రిహాత్ అనే ప్రదేశంలో జరిగింది. ఈ బాధితుల్లో మహిళలు, పిల్లలు ఉన్నారని ప్రాథమిక నివేదికలు సూచిస్తున్నాయి. ఈ బృందం తమ మతపర క్రతువులను పూర్తి చేసుకుని మక్కా నుండి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సౌదీ అరేబియాలోని మదీనాలో జరిగన  ప్రమాదం పట్ల విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ విచారం వ్యక్తం చేశారు. రియాద్‌లోని రాయబార కార్యాలయం, జెడ్డాలోని కాన్సులేట్ ఈ ప్రమాదానికి గురైన భారతీయ పౌరులు, కుటుంబాలకు పూర్తి మద్దతు ఇస్తున్నాయని డాక్టర్ జైశంకర్ ఒక సామాజిక మాధ్యమ పోస్ట్‌లో తెలిపారు. కాన్సులేట్ ప్రాంగణంలో 24 గటలు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. హెల్ప్‌లైన్ నంబర్ 8002440003, 0122614093, 0126614276, 0556122301.

**NSD**

------------------------

**MADINA ACCIDENT-HYDERABAD**

సౌదీ అరేబియాలో భారతీయ తీర్థయాత్రికులతో వెళుతున్న బస్సు ప్రమాదానికి గురి కావడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులోని చాలా మంది ప్రయాణికులు హైదరాబాద్‌కు చెందినవారని ప్రాథమిక సమాచారాన్ని బట్టి తెలుస్తోందని ముఖ్యమంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. బస్సు ప్రమాదంలో బాధితుల వివరాలను తెలుసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డిజిపిని ఆదేశించారు. ఇదిలా ఉండగా బాధితుల కోసం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో 91 79979 59754, 99129 19545 నంబర్లతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు.

**NSD**

------------------------

**DUBAI AIR SHOW**

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో రెండు రోజుల పాటు జరిగే దుబాయ్ ఎయిర్ షో ఈరోజు ప్రారంభంకానుంది. సూర్యకిరణ్ ఏరో బ్యాటిక్ టీం ఎల్సీఏ తేజస్ తో భారత వైమానిక దళం ఈ షోలో పాల్గొంటుంది. రక్షణ శాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ భారత బృందానికి నేతృత్వం వహిస్తారు. పర్యటనలో భాగంగా ఆయన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మంత్రులతో సమావేశాలు జరుపుతారు. భారత్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, అమెరికా, బ్రెజిల్, బ్రిటన్, ఇటలీ దేశాలకు చెందిన 50 కంపెనీలతో రక్షణ, సాంకేతికత రంగాలలో సహకారం, భారత్ లో తయారీ పై జరిగే రౌండ్ టేబుల్ సదస్సుకు ఆయన అధ్యక్షత వహిస్తారు. ఈ ఎయిర్ షో లో వెయ్యి మందికి పైగా ఎగ్జిబిటర్లు పాల్గొంటారు. 150 దేశాలకు చెందిన లక్షా 40 వేల మంది పరిశ్రమ ఉద్యోగులు పాల్గొంటారు.

**NSD**

------------------------

**BANGLADESH-SHEIKH HASINA CASE**

బంగ్లాదేశ్ మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనా పై నేరారోపణ కేసులో అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ ఈరోజు తీర్పును ప్రకటించనుంది. దేశ రాజధాని ఢాకా అంతటా భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ కేసులో హసీనాతో పాటు మాజీ హోం మంత్రి అసద్ ఖాన్ కమల్, మాజీ పోలీసు అధిపతి చౌదరి అబ్దుల్లా అల్-మమున్‌లను ట్రిబ్యునల్ విచారిస్తోంది. బంగ్లాదేశ్ జాతీయ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ తీర్పు ఉత్కంఠ నెలకొల్పనుంది. గత సంవత్సరం జూలై-ఆగస్టులో విద్యార్థుల నేతృత్వంలోని తిరుగుబాటు సమయంలో వారిపై ఈ ఆరోపణలు వచ్చాయి.

**NSD**

------------------------

**PIYUSH GOYAL**

దేశం జాతీయ స్థిరత్వ లక్ష్యాలు, పర్యావరణ బాధ్యతాయుతమైన ఉత్పత్తులకు పెరుగుతున్న ప్రపంచ డిమాండ్‌కు అనుగుణంగా, ప్లాస్టిక్‌లను 100% పునర్వినియోగం, రీసైక్లింగ్ చేసే దిశగా నిర్ణయాత్మక ముందడుగు వేయాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ ప్లాస్టిక్ పరిశ్రమను కోరారు. ముంబైలో జరిగిన PLEXCONCIL ఎక్స్ పోర్ట్ ఎక్సలెన్స్ అవార్డుల వేడుక ప్లాటినం జూబ్లీ వేడుకలను ఉద్దేశించి గోయల్ ప్రసంగిస్తూ.. స్థిరమైన ప్లాస్టిక్ తయారీలో ప్రపంచ అగ్రగామిగా ఎదగడానికి భారత్ సామర్థ్యాన్ని కలిగి ఉందని గోయల్ చెప్పారు.

**NSD**

------------------------

Political activities have intensified among NDA constituents to form a new government in Bihar. Discussions and series of meetings among members of the NDA alliance are continuously taking place in Patna and New Delhi. Various issues, including the structure of the cabinet and representation for various constituent parties in the council of ministers are being discussed. The JDU Legislature Party will meet today in Patna to elect its leader. JD(U)'s 85 newly elected MLAs are likely to unanimously elect Nitish Kumar as the legislative leader of the party. The BJP is also likely to elect its legislative leader, following this NDA meeting will be held. The NDA legislature party meeting is also expected to take place today.

Only after the NDA legislature party elects its leader will stake claim for forming the new government. Before this, the final meeting of the current government's cabinet will be held today under the chairmanship of Chief Minister Nitish Kumar. Meanwhile, preparations for the swearing-in ceremony of the new government have also started. The swearing-in is expected to take place on 20th November.

**<><><>**

Two days after the Assembly elections results were announced, Bihar's Chief Electoral Officer (CEO) Vinod Singh Gunjiyal has handed over the list of 243 newly elected members of the state assembly to the

Governor Arif Mohammad Khan at the Raj Bhavan in Patna. The list included the names of all candidates, including 202 of NDA, 34 of Mahagathbandhan, along with lawmakers from AIMIM, Indian Inclusive Party and Bahujan Samaj Party.

**<><><>**

In Bangladesh, the International Crimes Tribunal will announce its verdict today in the high-profile crimes against humanity case involving former Prime Minister Sheikh Hasina and two of her close aides.

The three-judge panel, headed by Justice Md Golam Mortuza Mozumder, confirmed the verdict date as security has been stepped up across Dhaka. Additional forces from the Border Guard Bangladesh, Rapid Action Battalion and the army have been deployed around the tribunal premises.

**<><><>**

The Dubai Air Show 2025 will begin today in the United Arab Emirates (UAE). India will showcase its defence strength at the two-day event. The Indian Air Force will participate in the Air Show with Suryakiran Aerobatic Team and LCA Tejas. Minister of State for Defence Sanjay Seth will lead the Indian delegation. During the visit, Mr Seth will chair a bilateral meeting with his UAE counterpart.

**<><><>**

Union Minister for Environment, Forest and Climate Change Bhupender Yadav arrived in Belem, Brazil this morning to participate in the United Nations Framework Convention on Climate Change UNFCCC COP30. In a social media post, Mr Yadav said, over the next few days, he will be participating in climate change negotiations and putting forward India's view on matters related to Adaptation, Climate Finance and other critical issues.

**<><><>**

**GAURAV DP-I 17.11.202**

**DAY SHAH - NORTHERN ZONAL COUNCIL**

**The meeting of Northern Zonal Council (NZC) is underway at Faridabad in Haryana. Union Home Minister Amit Shah is chairing the meeting. The Northern Zonal Council comprises the states and UTs of Haryana, Himachal Pradesh, Punjab, Rajasthan, Delhi, Jammu and Kashmir, Ladakh, and Chandigarh. Senior officials**

**from Central Government, state governments, and Union Territories are participating in the meeting. Coordination among the state governments, water sharing issues and development work are expected to be discussed in the meeting.**

Prime Minister Narendra Modi has given the vision of TEAM BHARAT and the Zonal Councils have been significantly contributing in this direction. With the belief that strong states make a strong nation, the Zonal Councils provide a structured mechanism for dialogue and discussion on issues affecting two or more states or the centre and states. The role of the Zonal Councils is advisory, however, over the past few years, these councils have proven to be an important factor in promoting healthy bonds of mutual understanding and cooperation in various fields. The Zonal Councils also discuss broad issues of national importance, including the speedy investigation of cases of sexual offenses against women and children and the implementation of Fast Track Special Courts for their swift disposal. A total of 63 meetings of the various Zonal Councils and their permanent committees have been held in the last eleven years.

<><>DIPENDRA/ANUAM/1051

**GAURAV DP-I 17.11.202**

**SHAH- LAJPAT RAI**

Union Home Minister Amit Shah today paid homage to Lala Lajpat Rai on his martyrdom day. In a social media post, Mr Shah remembered the freedom fighter for his revolutionary ideas in the Indian independence movement and for inspiring the poor, farmers, and youth to organize and take up armed revolution. The Minister said that his sacrifice united the scattered strands of the freedom struggle and transformed them into the great flame of independence. He further emphasized Lajpat Rai’s role in fighting against the exploitation and oppression of the British

**<><>ADITYA/ROHAN/1024 HRS**

**GAURAV DP-I**

**17.11.202**

**INDIA - US -LPG**

Indian public sector oil companies have signed a one-year deal to import Liquefied Petroleum Gas, LPG from the United States. In a social media post, Petroleum and Natural Gas Minister Hardeep Singh Puri said,

the companies will import around 2.2 million tonnes per annum of LPG, which will be sourced from the US Gulf Coast. He said, the government has been diversifying its LPG sourcing to provide secure, affordable supplies of LPG to the citizens. Mr Puri informed that a team of officials from Indian Oil Corporation, Bharat Petroleum Corporation Limited and Hindustan Petroleum Corporation Limited had visited the US and engaged in discussions with major US producers over the last few months. The Minister underscored that under the leadership of Prime Minister Narendra Modi, Indian PSU oil companies have been providing LPG at the lowest global prices to people in the country. Mr Puri emphasised that even as global prices soared by over 60 per cent last year, Prime Minister Modi ensured that the Ujjwala consumers continued to receive LPG cylinders at just 500 to 550 rupees, whereas the actual cost of the cylinder was over one thousand one hundred rupees. The Minister said, the government of India incurred the cost of over 40 thousand crore rupees last year to ensure that the women of the country did not feel the burden of rising international LPG prices.

**<><>DIPENDRA/ANUPAM/1040 HRS**

**GAURAV DP-I 17.11.2025**

**FUR. REV. MADINA-ACCIDENT**

Many Indian Umrah pilgrims are feared dead after a passenger bus travelling from Mecca to Madinah collided with a diesel tanker early this morning. According to preliminary reports, the incident occurred around 1.30 am IST at a location identified as Mufrihat. **Initial reports indicate that the victims included women and children.** The group was returning from Mecca after completing their rituals and was en route to Madinah at the time of the accident. External Affairs Minister Dr S Jaishankar has expressed grief over the accident involving Indian nationals in Medinah in Saudi Arabia. In a social media post, Dr Jaishankar said that the Embassy in Riyadh and the Consulate in Jeddah are giving fullest support to Indiannationals and families affected by this accident. The Minister of External Affairs expressed his condolences to the grieving families. He also offered prayers for the swift recovery of the injured. The Consulate General of India in Jeddah has issued a helpline number in view of the tragic bus accident near Madina in Saudi Arabia today. In a social

media post, the consulate informed that a 24*7 control room has been set up in the premises. The helpline number is 8002440003, 0122614093, 0126614276, 0556122301.

**NEELAM/IANS/ANI/AMAN/1101 HRS**

**SINGHAL::RZ EP-I 16-11-2025**

**PIYUSH GOYAL**

Minister of Commerce & Industry Piyush Goyal today urged the plastics industry to take a decisive leap towards ensuring 100% reuse and recycling of plastics, in line with India’s national sustainability goals and growing global demand for circular and environmentally responsible products. Addressing the Export Excellence Awards Ceremony and Platinum Jubilee celebrations of PLEXCONCIL in Mumbai today, Mr. Goyal emphasised that India has the capacity and capability to emerge as a world leader in sustainable plastics manufacturing, and called upon the industry to invest in advanced technologies, innovative materials, and responsible production practices that reflect India’s commitment to a greener and more sustainable future.

Mr. Goyal presented 148 Export Excellence Awards to distinguished exporters for their achievements during 2023-24 and 2024-25.

**<><><><>C. PRARTHANA, SHAILAJA TIWALE/ MUMBAI/ MAIL/ 2012 HRS**

**GAURAV :: MADHVI DP-I 17.11.2025**

**MADINA ACCIDENT-HYDERABAD**

Telangana Chief Minister A. Revanth Reddy today expressed deep shock over the accident involving a bus carrying Indian pilgrims in Saudi Arabia. In a release, the chief minister said initial reports indicate that many of the passengers in the bus hailed from Hyderabad. He instructed the State Chief Secretary and the DGP to find out the details of the victims in the bus accident. Meanwhile, a control room has been set up in the State Secretariat in Hyderabad with the numbers of 91 79979 59754 and 99129 19545.

**M S LAKSHMI/ HYDERABAD/ MAIL/ 1155 HRS**